
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 148 | బుధవారం 23 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# రూ.22,177 కోట్ల పెట్టుబడులు..

# 19,739 ఉద్యోగాలు

## పలు పరిశ్రమల ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం

### మంత్రివర్గ సమావేశంలో చర్చించిన అంశాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 23):**

రాష్ట్రంలో రూ.22,177.84 కోట్ల విలువ చేసే పెట్టుబడులు, తద్వారా 19,739 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ప్రాజెక్టులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం రాష్ట్ర సచివాలంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకురాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సిఫారసుల మేరకు వివిధ రంగాలకు చెందిన పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. వివరాలిలా ఉన్నాయి... మౌలిక వసతులు--పెట్టుబడుల రంగంలో రూ.8,000 కోట్లు, 3,000 ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ ఆధ్వర్యంలో షిప్‌యార్డ్ ఏర్పాటుకు కీలక అనుమతి లభించింది. ఇంధన రంగంలో రూ.5,176.56 కోట్లు, 2,240 ఉద్యోగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. శ్రీసత్యసాయి జిల్లాలో 675 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టు, వైఎస్సార్ కడప, కర్నూలు జిల్లాల్లో సోలార్--విండ్ హైబ్రిడ్ ప్రాజెక్టులు, నంద్యాల జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టు ఇందులో ఉన్నాయి. ఇవి రాష్ట్ర పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంచనున్నాయి. పరిశ్రమలు--వాణిజ్య రంగంలో రూ.4,332.49 కోట్లు, 4,885 - మిగతా2లో

# శభాష్.. సాయికుమార్

## బీసీ గురుకుల విద్యార్థి బాల్ బ్యాడ్మింటన్‌లో రాణింపు.. అభినందనలు తెలిపిన మంత్రి సవిత

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 23):**



ఈ నెల 9--13 తేదీల్లో మర్కాపురంలో జరిగిన 11వ ఏపీ స్టేట్ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బెస్ట్ ప్లేయర్ అవార్డుతో పాటు థర్డ్ ప్లేస్ సాధించి... ఏపీ నుంచి జాతీయ పోటీలకు ఎంపికైన వినుకొండ ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి దేవళ్ల సాయికుమార్ ను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత అభినందించారు. బాల్ బ్యాడ్మింటన్ లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను వినుకొండ ఎంజేపీ బీసీ గురుకుల విద్యార్థి, బ్యాడ్మింటెన్ క్రీడాకారుడు సాయికుమార్, కోచ్ జూనా నాయక్, ప్రిన్సిపాల్ వై.రమేశ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 9--13 తేదీల్లో మర్కాపురంలో జరిగిన 11వ ఏపీ స్టేట్ సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బెస్ట్ ప్లేయర్ అవార్డుతో పాటు థర్డ్ ప్లేస్ సాధించి... జాతీయ పోటీలకు ఎంపికైనట్లు మంత్రి సవితకు సాయికుమార్ తెలిపాడు. వచ్చే నెల మూడో తేదీ నుంచి చత్తీస్ ఘడ్ లో జరిగే జాతీయ సబ్ జూనియర్స్ పోటీల్లో ఏపీ తరపున పాల్గొనబోతున్నట్లు వివరించాడు. బాల్ బ్యాడ్మింటన్ లో రాణిస్తున్న బీసీ విద్యార్థి సాయికుమార్ ను మంత్రి సవిత కొత్త దుస్తులు అందజేసి, అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించింది... రాష్ట్రానికి, దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో సాయికుమార్ కు మెళకువులు నేర్పిన కోచ్ జూనా నాయక్ ను, ఎంజేపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై.రమేశ్ ను కూడా మంత్రి సవిత అభినందించారు.

# బాలలు ఎదుర్కొంటున్న సైబర్ నేరాలను అరికట్టాలి



## బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ వెల్లడి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 23):**

బాలలపై ఆన్లైన్ వేధింపుల అరికట్టడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్, చైల్డ్ ఫండ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో బాలల కోసం సురక్షితమైన ఇంటర్నెట్ (వెబ్ సేఫ్ అండ్ వైస్) రాష్ట్రస్థాయి కార్యక్రమం ప్రారంభం. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ ఏ.వీ.ఎస్ వేటుకూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ - మిగతా2లో

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

**అంకుశం న్యూస్,ఆంధ్రప్రదేశ్, సెప్టెంబర్:23**

లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ని కలిసిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ,శాప్ కార్యాలయం వద్ద వైయస్సార్‌సీపీ నాయకులపై జరిగిన దాడికి సంబంధించి ఆయన గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అలాగే డీఎస్సీ--2025లో జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, రీజినల్ కోఆర్డినేటర్లు, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి ఉషాశ్రీ చరణ్ గారితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# 27న రాజమండ్రిలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 23):**

రాజమండ్రిలో ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సచివాలయంలో బుధవారం ఆయన పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాలు, ఇన్--బౌండ్ టూరిజం వృద్ధిపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. రాష్ట్రానికి ఇన్--బౌండ్ టూరిస్టులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రచారాలు, రోడ్ షోలు నిర్వహించాలన్నారు. రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా విరాజిల్లుతున్న రాజమహేంద్రవరంలో పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా ఏర్పాటు చేయాలన్నారు. రానున్న గోదావరి పుష్కరాలను దష్టిలో ఉంచుకుని పర్యాటక శాఖ తరఫున చేపట్టాల్సిన ఏర్పాట్లు, టెంట్ సిటీలు, హోమ్ స్టేలు తదితర భక్తులకు మెరుగైన వసతుల - మిగతా2లో



# ప్రభుత్వ భూమి బదిలీపై ఆర్‌టిఐ విచారణ కోరుతూ ఆర్డీవో కళావతి ని కలిసిన ఏపీసిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు

**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:23:** సత్యసాయి జిల్లా, తనకల్లు మండలం కోటపల్లి పంచాయతీ పరిధిలో సుమారు ఏడు సంవత్సరాల క్రితం ఒక సంస్థకు ప్రభుత్వ భూమిని బదిలీ చేసినప్పటికీ,ఇప్పటి వరకు ఆ భూమిలో ఎటువంటి కార్యకలాపాలు ప్రారంభం కాలేదనే అంశంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతూ ఏపీ సి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు కదిరి ఆర్డీవో శ్రీమతి కళావతి ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడు తూ, కోటపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిని సంబంధిత సంస్థకు ఏ ప్రాతిపదికన,ఏ ఉత్తర్వుల ద్వారా,ఏ ప్రయోజనం కోసం బదిలీ చేశారనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.భూమి బదిలీకి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు,కేటాయింపు నిబంధనలు, సంస్థ సమర్పించిన ప్రతిపాదనలు,భూమి వినియోగానికి విధించిన షరతులు తదితర అంశాలను అధికారిక రికార్డుల ఆధారంగా పరిశీలించాలని కోరారు.భూమి బదిలీ జరిగి సుమారు ఏడు సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకపోతే,ఆ భూమిని కేటాయించిన ఉద్దేశ్యం నెరవేరిందా లేదా అనే విషయాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆంజనేయులు పేర్కొన్నారు.సంబంధిత సంస్థ భూమిని కేటాయించిన సమయంలో ప్రభుత్వం విధించిన షరతులను పాటించిందా నిర్ణీత గడువులో కార్యకలాపాలను ప్రారంభించిందా భూమి ప్రస్తుతం ఏ విధంగా వినియోగంలో ఉంది తదితర అంశాలపై సమగ్ర నివేదిక తీసుకోవాలని కోరారు.అలాగే అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి,సంబంధిత



రెవెన్యూ రికార్డులను పరిశీలించి,భూమి ప్రస్తుత స్థితిని నమోదు చేసి,సంస్థకు భూమి కేటాయింపుకు సంబంధించిన పూర్తి ఫైల్‌ను పరిశీలించాలని ఆర్డీవో ని కోరినట్లు తెలిపారు.ఈ అంశానికి సంబంధించి తాను ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని కోరినట్లు,అందిన సమాచారాన్ని పరిశీలించిన అనంతరం మరింత స్పష్టత కోసం అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు ఆంజనేయులు తెలిపారు.ఆర్టిఐ ద్వారా లభించిన సమాచారం మరియు ప్రభుత్వ రికార్డుల ఆధారంగా మాత్రమే తదుపరి చర్యలు ఉండాలని,ఎవరిపైనా వ్యక్తిగత ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూమి ప్రజా ఆస్తి కాబట్టి,దానిని ఏ సంస్థకు కేటాయించినా నిర్దేశించిన ప్రయోజనం కోసం వినియోగిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు.కేటాయింపు నిబంధనలు అమలు కాకపోతే,చట్టపరంగా మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆర్డీవో కళావతి కి సమర్పించిన వినతి పత్రంలో భూమి కేటాయింపు ఉత్తర్వులు,సంబంధిత ప్రభుత్వ అనుమతులు,సంస్థ కార్యకలాపాల ప్రస్తుత స్థితి,భూమి వినియోగం,కేటాయింపు షరతుల అమలు,క్షేత్రస్థాయి పరిస్థితులు తదితర అంశాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ భూమి విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరి.భూమి ఏ ఉద్దేశంతో కేటాయించబడిందో అదే ఉద్దేశంతో వినియోగిస్తున్నారా లేదా అన్నది అధికారిక రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా స్పష్టంగా తెలియాలి.ప్రజా ప్రయోజనానికి సంబంధించిన ఈ అంశంపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని కోరుతున్నాను"అని ఆంజనేయులు తెలిపారు.

## పరిటాల రవి, లోకేష్‌పై మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడిది
### -- రాప్తాడు మండల టీడీపీ నాయకుల ఆగ్రహం



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 23** మాజీ మంత్రి పరిటాల రవి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి కేవీ రమణలకు లేదని రాప్తాడు మండల టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడులో నారా లోకేష్ పర్యటనపై వారు చేసిన వ్యాఖ్యలను టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, మరూరు గోపాల్, బోయ వెంకటరాముడు, సాకే నారాయణస్వామి, కిష్ట, ముత్యాలప్ప, నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డిలు ఖండించారు. రాప్తాడులో లోకేష్ పర్యటనకు తరలివచ్చిన ప్రజానీకాన్ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. కరవు, రైతుల సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి లేదన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో పేరూరు ప్రాజెక్టును పట్టించుకోలేదని, ఒక్క ఎకరాకు కూడా అదనంగా సాగునీరు అందించలేకపోయారని ఆరోపించారు. కేవీ రమణ వైసీపీ పాలనలో రైతుల సమస్యలు, యువత వలసలు, జిల్లాకు పరిశ్రమల కొరతపై ప్రశ్నించకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వం, లోకేష్ పర్యటనలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పరిటాల రవీంద్ర చరిత్ర గురించి మాట్లాడే స్థాయి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి లేదన్నారు. నారా లోకేష్ రాప్తాడు అభివృద్ధి, కరవు నివారణకు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారని, పేరూరు ప్రాజెక్టును పూర్తి చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన సమాధానం ఇస్తారని వారు పేర్కొన్నారు.

## టీటీడీ ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ కు రూ 10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 23** క్యాంప్ కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ని కలిసి విరాళం అందజేసిన హైదరాబాద్ మణికొండకు చెందిన కొండూరు రాజేశ్వరి, సుబ్రహ్మణ్యం దంపతులు దాతను అభినందించిన చైర్మన్

## జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం లో ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 23:** నులిపురుగులు వలన కలిగే అనారోగ్య సమస్యలను నివారించడానికి తల్లి దండ్రులు తమ పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం ఈ నెల 25 న "జాతీయ నులి పురుగుల నిర్మూలన"దినం సందర్భంగా అనపర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి,
పులగం బుల్లిరెడ్డి,గొల్లు హేమతులసి తదితరులు ఉన్నారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులపై అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష



అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:23:ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,తాగునీరు,సాగునీటి లభ్యత తదితర అంశాలపై కదిరి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు,పంటల సాగు పరిస్థితి,రైతుల అవసరాలు,అందుబాటులో ఉన్న నీటి వనరులు,తాగునీటి లభ్యతపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.అలాగే తాగునీటి సమస్య తలెత్తే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలని,అవసరమైన చోట్ల తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సాగునీటి విషయంలో రైతులకు అవసరమైన సహకారం అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ స్పష్టం చేశారు.వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు రైతుల సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:23:** టిడిపి మహిళా నాయకురాలు నూర్జహాన్ అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె మృతి పట్ల అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బుధవారం సాయి నగర్‌లోని నూర్జహాన్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆమె భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంను అందించారు.నూర్జహాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## ఇసుక కంటే మా పొలాలకు నీరే ముఖ్యం
### ఇసుక రీచ్ మాకొద్దు వ్యతిరేకించిన గ్రామ ప్రజలు...



**అంకుశం న్యూస్, ఎల్లనూరు, సెప్టెంబర్ : 23** శింగనమల నియోజకవర్గం ఎల్లనూరు మండలం మల్లాగుండ్ల సమీపంలోనిచిత్రావతి నదిలో దాదాపుగా 52 ఎకరాలు ఇసుక రీచ్‌ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు నిర్వహించిన గ్రామ సభలో"ఇసుక రీచ్ మాకొద్దు.. మా ప్రాణాలు పోయినా ఇక్కడి నుంచి ఇసుకను తరలించనివ్వం" అంటూ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు.
మాజీ మంత్రి, పార్టీ పీఏసీ సభ్యులు సాకే శైలజనాథ్. నాయకత్వంలో మల్లగుండ్లతో పాటు కల్లూరు, వెన్నపూసపల్లి, చిలమకూరు తదితర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేయొద్దని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ గారు మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను, వారి ఆందోళనలను అధికారులు గౌరవించాలని, అలాగే గ్రామాల భవిష్యత్తు, రైతుల ప్రయోజనాలు, భూగర్భ జలాలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుక కోసం రైతుల నీటి భవిష్యత్తును పణంగా పెట్టాలా ఇప్పటికే మన ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు.బోర్లు ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకోవడానికి భూగర్భ జలాలపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది.ఇప్పటికే ఉన్న రీచ్ లన్నిటినీలో కూడా కూటమి నేతలు ప్రభుత్వ ఖజానాకు గండి కొడతూ యదేచ్ఛగా అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారు.ఒక రైతు పంట వేసి నెలల తరబడి కష్టపడతాడు.వర్షం పడకపోతే బోరు వైపు చూస్తాడు.బోరులో నీరు లేకపోతే ఇంకో బోరు వేయిస్తాడు. అది కూడా ఎండిపోతే అప్పు తెచ్చి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తాడు."ఇప్పటికే నీళ్లు లేక పంటలను కాపాడుకోలేకపోతున్నాం.ఇసుక తవ్వకాల వల్ల నీటి వనరులు కూడా దెబ్బతింటే రైతులు పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.ఇసుక కంటే రైతు జీవితం ముఖ్యం.
ఇసుక కంటే తాగునీరు, పంటకు నీరు ముఖ్యం. భవిష్యత్ తరాల నీటి భద్రత మరింత ముఖ్యం. ఒకసారి ఇసుకను తీసుకెళ్లవచ్చు; కానీ భూగర్భ జలాల సమతుల్యత దెబ్బతింటే దాన్ని పునరుద్ధరించడం సులభం కాదు.ఇక్కడి రైతుకు ఇసుకతో సంబంధం కంటే నీటితో సంబంధం ఎక్కువ. ఇక్కడి రైతు జీవితం చిత్రావతి నీటితో, భూగర్భ జలాలతో ముడిపడి ఉంది. ప్రజలు,రైతుల భవిష్యత్తుకు నష్టం కలిగే ఎలాంటి నిర్ణయమైనా ఆమోదయోగ్యం కాదు. రైతులు ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఇసుక రీచ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు భోగాతి విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ గంగాదేవి, యువ నాయకులు డాక్టర్ సాకే రుత్విక్ హృదయం, కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శివశంకర్, సరిబాల ప్రతాపరెడ్డి, టీ. సూర్యనారాయణ, నిట్టూరు రవి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఉట్టి కాటమయ్య, శివనాగిరెడ్డి, రవి కుమార్ రెడ్డి, మారుతి, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కరకముక్కల మాజీ సర్పంచ్ తల్లి మృతికి సంతాపం



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 23 :** విడపనకల్ మండల పరిధిలోని కరకముక్కల గ్రామం మాజీ సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి తల్లి జూలకంట్ల విశాలాక్షమ్మ (78)మృతి చెందడంతో పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.ఎంపీపీ కరణం పుష్పవతి భీమరెడ్డి,పంచాయతీరాజ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కరణం భీమిరెడ్డి,మండల కన్వీనర్ కురుబ రమేష్‌తో పాటు వైసీపీ నాయకులు రాము రెడ్డి,హంపయ్య,ప్రసాద్,ప్రతాప్ రెడ్డి తదితరులు నివాళులర్పించి రామాంజనేయులు రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతకుముందు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఫోన్‌లో రామాంజనేయులు రెడ్డిని పరామర్శించి,కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

## పశువులకు సరిపడా పశుగ్రాసం పెంచుదాం
### మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య



**అంకుశం న్యూస్ విడపనకల్ సెప్టెంబర్ 23 :** పశువులకు సరిపడా పశుగ్రాసాన్ని పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని విడపనకల్ మండల వ్యవసాయ అధికారి హెచ్.పెన్నయ్య సూచించారు.బుధవారంమండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు వ్యవసాయ సిబ్బంది,పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలో పశుసంపద సరిపడా పశుగ్రాసము పెంచాలని ఇప్పుడున్న బీడు భూముల్లో ఒకటికంటే ఎక్కువ పంటలను సాగయ్యేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.జొన్న,మొక్కజొన్న,పప్పు సెనగ వంటి పంటలను కలిపి విత్తుకోని సాగు చేయాలని ప్రతి గ్రామంలో కూడా రైతులకు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ కైలాస్ నాథ్,వెటర్నరీ అసిస్టెంట్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

## జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..





**అంకుశం న్యూస్‌అనంతపురం, సెప్టెంబర్ 23 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో అందిస్తున్న కొర్రలు, జొన్నలు, ఉలవలు, అలసందలు, పెసలు లాంటి ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని పూర్తి స్థాయిలో పంటల సాగు సాగు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు 275.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 176.1 మిల్లీమీటర్ల నమోదై 36 శాతం తక్కువ వర్షపాతం కురిసిందని, జిల్లాలో మూడు రోజుల నుంచి వర్షాలు వచ్చి సెప్టెంబర్ నెలలో మాత్రం సాధారణ వర్షపాతం వచ్చిందని, జిల్లాలో 3,43,394 హెక్టార్లలో పంటలు సాగు చేపటాల్సి ఉండగా, ఇప్పటివరకు 2,78,407 హెక్టార్లలో సాగై 81 శాతం పంటలు సాగు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకొని మిగిలిన హెక్టార్లలో కూడా పంటలు సాగులోకి తీసుకురావాలని, పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే 98 శాతంపైగా పూర్తి కాగా, నెలాఖరులోగా పూర్తిగా చేపట్టాలన్నారు. జిల్లాలో 302 రైతు సేవా కేంద్రాల పరిధిలో హాఫ్ మూన్ మోడల్ లో కేటాయించిన పంటల సాగు లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.నినో పరిస్థితులు నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యాన, సిరికల్చర్, పశుసంవర్ధక శాఖ, ఏపీఎంఐపీ, ఏపీసీఎన్ఎఫ్, మార్కెటింగ్, ఫిషరీస్, మార్క్ఫెడ్, డిఆర్డిఏ, డ్వామా, తదితర శాఖల పరిధిలో ఆయా కార్యక్రమాల ప్రగతి, అభివృద్ధి గురించి జాయింట్ కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాలురెడ్డి, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిసిఓ అరుణకుమారి, డిఎస్ఓ శోభారాణి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, మార్క్ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, ఎల్డిఎం మారుతి శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శైలజ, ఉద్యాన శాఖ అధికారి రత్నకుమార్, ఏపీసీఎన్ఎఫ్ ఎస్పీఎం డా.నవీన్, జిల్లా ఫిషరీస్ అధికారి విజయకృష్ణ, ఆత్మ పిడి, మార్కెటింగ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల సంక్షేమానికి అన్నివిధాల అండగా రాష్ట్ర ప్రభుత్వం:

## జిల్లా రెవెన్యూ అధికారి మలోల





**అంకుశం న్యూస్‌అనంతపురం, సెప్టెంబర్ 23:** బధిరుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి తెలిపారు . బుధవారం ఉదయం జిల్లా పరిషత్ మీటింగ్ హాలు నందు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, ఌ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంస్థ చైర్మన్ గడుపూటి నారాయణస్వామి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గిరిజమ్మ, సెక్రటరీ, ఋూఞూ, అనంతపురం, సర్వ శిక్ష అభియాన్ ×జుణ కో ఆర్డినేటర్, ఆర్డిటి సహాయ ప్రతినిధి యుగంధర్, పలువురు బదిరుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు తొలుత అంతర్జాతీయ బధిరుల మరియు సైన్ లాంగ్వేజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ నారాయణ స్వామి గారు మాట్లాడుతూ వినికిడి లోపం అనేది ఒక బలహీనత కాదని అది ఒక ప్రత్యేకమైన జీవనశైలి అని గుర్తుంచుకోవాల్సిన అవసరంఉందన్నారు. సమాజంలో వినికిడి లోపం ఉన్నవారు ఒక అంతర్భాగమని వారందరూ కూడా మనలాగే కలలు ఆశయాలు సామర్థ్యాలు కలిగి ఉంటారని ముఖ్యంగా సైగల భాష ద్వారా వారు తమ భావాలను ఆలోచనలను వ్యక్తపరచగలరని తెలిపారు. బధిరులను ఆత్మీయంగా పలకరించే క్రమంలో సైగల భాషను నేర్చుకోవడం ద్వారా వారితో మరింత సులువుగా ఉండ వచ్చునని, అలాగే వారి ఆలోచనలు భావాలను కూడా గుర్తించేందుకు వీలుంటుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాజంలో వినికిడి లోపం ఉన్న వారిని అన్ని విధాల ఆదుకునేందుకు వారిని అనేక విధాల కార్యక్రమాల ద్వారా అవకాశాలు కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. విద్య ఉద్యోగం ఆరోగ్య సంరక్షణ వంటి రంగాలలో ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు, అలాగే జిల్లా న్యాయ సేవ సదన్ లో సైన్ భాష ఇంటర్ప్రెటర్ ను కూడా నియమించే దిశగా ప్రయత్నం చేస్తామని సెక్రటరీ ఋూఞూ శ్రీ రాజ శేఖర్ గారు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాల ఏర్పాటు పాఠశాలల్లో సైగల భాష ఉపాధ్యాయులను నియమించడం, అర్హులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం, పని ప్రదేశాలలో సైగ భాషలో సంభాషించే విధంగా అవకాశం కల్పించడం వంటివి జరుగుతున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నార

# బుక్కపట్నం మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## సిద్ధాపురం రైతు భరోసా కేంద్రంలో ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి,సెప్టెంబర్,23:** బుక్కపట్నం మండలం సిద్ధాపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా పర్యటించారు.గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రం, విలేజ్ క్లినిక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాఋూ) మరియు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం గ్రామ సచివాలయం ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు. తనిఖీల్లో భాగం గా కలెక్టర్ పలు ప్రభుత్వ విభాగాలు, సేవల నిర్వహణపై ఆరా తీశారు.ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, పిటిషన్ల పరిష్కారం మరియు సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా సకాలంలో సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.రైతులకు అందిస్తున్న విత్తనాలు, ఎరువుల పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి కొరత రాకుండా ఈ-పంట (వ-జతీశీజూ) నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.గ్రామంలో లభ్యమవుతున్న వైద్య సేవలు, ఉచిత మందుల నిల్వలను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు అవసరమైన ఆరోగ్య సలహాలు అందించాలని, ల్యాబ్ పరీక్షల సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. నాడు-నేడు పనుల పురోగతి,విద్యా కానుక మరియు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.చిన్న పిల్లల హాజరు, వారి ఆరోగ్య పరిస్థితులు మరియు పౌష్టికాహార పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. చిన్నపిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు మరియు సేవలు ప్రజలందరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా అందాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని సంబంధిత అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

## రీ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి.

**రుద్రవరం :** మండలంలోని ఆయా గ్రామాలలో నిర్వహిస్తున్న భూ రిసర్వేను పారదర్శకంగా నిర్వహించాలని తహాశీల్దార్ నాగ వీణ వీఆర్వోలకు సూచించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహాశీల్దార్ నాగవీణ రెవెన్యూ పరమైన అంశాలపై వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరిధిలో ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములలో రైతుల నుండి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామన్నారు. గ్రామాలలో ఇంటి స్థలాల పంపిణీ కొరకు సేకరించిన స్థలాల వివరాలు అందజేయాలని వీఆర్వోలకు సూచించామన్నారు. ఇంకా పలు రెవెన్యూ అంశాలపై సమావేశంలో చర్చించడం జరిగిందని, గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించామని తహాశీల్దార్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్ చంద్రశేఖరయ్య, ఆర్ఐ ఆదిశేషయ్య, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద అన్నదానం ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఉద్యోగులు, సిబ్బందికి స్వయంగా వడ్డించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**అందరితో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల :** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద బుధవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, సందర్శకులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ భోజనం చేశారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సీపీఓ శ్రీనివాసాచారి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, డీవైఎస్ఓ రాందాస్, కలెక్టరేట్ ఏవో, పర్యవేక్షకులు రాం రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో 62 డివిజన్లు,నాలుగు పంచాయతీల్లో టీడీపీ విజయమే లక్ష్యం

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అంకుశం న్యూస్,అనంతపురం,సెప్టెంబర్:23:** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతినెల మూడో బుధవారం నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో భాగంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధ్యక్షతన రాష్ట్ర,జిల్లా,నగర కమిటీ నాయకులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,ఆలయ కమిటీ చైర్మన్లు,ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమష్టిగా సిద్ధం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.నియోజకవర్గ పరిధిలోని 62 డివిజన్లు,నాలుగు పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను విజయపథంలో నడిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.ప్రతి డివిజన్,ప్రతి పంచాయతీలో పార్టీ బలోపేతానికి అవసరమైన కార్యాచరణను రూపొందించుకోవాలని,స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలతో నిరంతరం మమేకం కావాలని నాయకులకు ఎమ్మెల్యే సూచించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని,ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు.పార్టీ అధిష్ఠానం సూచనలు,ఆదేశాలను ప్రతి స్థాయిలో అమలు చేస్తూ ఐక్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా,నగర కమిటీ ప్రతినిధులు,క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు,ఆలయ కమిటీ చైర్మన్లు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లోకేష్ పర్యటన కార్యకర్తల్లో స్ఫూర్తి నింపింది ఎమ్మెల్యే పరిటాల సునీత ....





**అంకుశం న్యూస్, రాప్తాడు, సెప్టెంబర్ : 23** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ రాప్తాడు పర్యటన కార్యకర్తల్లో స్ఫూర్తి నింపిందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం రోజున నిర్వహించిన యువనేత నారా లోకేష్ పర్యటన అశేష జనవాహిని మధ్య అత్యంత దిగ్విజయంగా, చారిత్రాత్మకంగా సాగిందన్నారు. ఈ పర్యటనకు సంబంధించి ఆమె తన అభిప్రాయాలను రాప్తాడు మండల ముఖ్య నాయకులతో కలిసి మీడియాతో పంచుకున్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, విగ్రహావిష్కరణలు, కార్యకర్తల సమావేశానికి వేలాదిగా తరలివచ్చిన జనసందోహం, కూటమి ప్రభుత్వ ప్రజాదరణకు అద్దం పట్టిందన్నారు. లోకేష్ పర్యటనను ఒక పండుగలా మార్చి, దిగ్విజయం చేసిన రాప్తాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంత్రులకు, ఎంపీలకు, ఎమ్మెల్యేలకు, టిడిపి నాయకులకు ప్రతి ఒక్క కార్యకర్తకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో నారా లోకేష్ పరిటాల కుటుంబంతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని ప్రస్తావించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని సునీత అన్నారు. సభ వేదికపై లోకేష్ నన్ను 'అమ్మ' అని ఆత్మీయంగా పిలవడం, పరిటాల శ్రీరామ్‌ను తన 'తమ్ముడు' అంటూ సంబోధించడం మా కుటుంబానికి ఆయన ఇస్తున్న గౌరవానికి, ఆత్మీయతకు నిదర్శనమన్నారు. ఆయన చూపిన ఈ ప్రేమ పరిటాల కుటుంబానికి మరియు నియోజకవర్గ కార్యకర్తలకు కొండంత బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యకర్తల సమావేశంలో నారా లోకేష్ ప్రసంగం, ఇచ్చిన దిశానిర్దేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని, నూతన స్ఫూర్తిని నింపాయన్నారు. లోకేష్ ఇచ్చిన భరోసాతో కార్యకర్తలందరూ మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకెళ్తారని, రాప్తాడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి పరిటాల కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## ట్రాన్స్‌జెండర్లు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు వ్యాపారులతో త్రీటౌన్ పోలీసుల సమావేశం

**దసరా మామూళ్ల పేరిట వేధిస్తే కఠిన చర్యలు --- త్రీటౌన్ సీఐ కౌలుట్లయ్య**

**వ్యాపారులు భయపడొద్దు... సమాచారమిస్తే చర్యలు తప్పవు**



**అనంతపురం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 23** విజయదశమి పండుగను పురస్కరించుకుని అనంతపురం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యాపారులు, దుకాణదారులతో సీఐ కౌలుట్లయ్య బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్సైలు, పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ సమావేశానికి స్థానిక హోటళ్లు, కిరాణా షాపులు, మెడికల్ షాపులు, జనరల్ స్టోర్స్ యజమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ దసరా పండుగ పేరుతో ట్రాన్స్‌జెండర్లు ఎవరైనా షాపుల వద్దకు వచ్చి హల్‌చల్ చేస్తూ, బలవంతంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వ్యాపారులకు సూచించారు.వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భద్రతా చర్యల్లో భాగంగా ప్రతి హోటల్ యజమాని తమ ప్రాంగణాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అవి ఎల్లప్పుడూ పనిచేసేలా చూసుకోవాలని సూచించారు.శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల అదుపునకు వ్యాపారులంతా పోలీసు శాఖకు సహకరించాలని సీఐ కౌలుట్లయ్య కోరారు.వ్యాపారులు భయపడాల్సిన అవసరం లేదు... ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అన్నారు.